[7th November 1952

MR. SPEAKER :—" The question is—

'In clause 15, *omit* sub-clause (2) and *renumber* sub-clause (3) as sub-clause (2).' "

The amendment was carried.

Clause 15 as amended was put and carried.

Clauses 16, 1 and the Preamble were put and carried.

THE HON. DR. R. NAGAN GOUDA :—" Mr. Speaker, Sir, I move—

'*That the Bill as amended be passed into law.*' "

MR. SPEAKER :—" The question is—

'That the Madras Cotton Control Bill, 1952, as amended be passed into law.' "

The motion was carried and the Bill passed into law.

(4) THE BHAVANI RESERVOIR IRRIGATION CESS (AMENDMENT) BILL, 1952 (L.A. BILL NO. 10 OF 1952).

* THE HON. SRI M. A. MANICKAVELU NAICKER :—" Mr. Speaker, Sir, I beg to present the report[a] of the Select Committee on the Bhavani Reservoir Irrigation Cess (Amendment) Bill, 1952 (L.A. Bill No. 10 of 1952), and move—

'*That the Bill as amended by the Select Committee be taken into consideration.*'

" The original Act provides for the irrigation of dry crops under the reservoir. Provision has been made in this Bill for the raising of wet crops and also for crop rotation. The Bill also fixes a ceiling on the rates of water-cess. The Select Committee appointed to consider the Bill met on the 25th August 1952. There was an informal discussion on the provisions of the Bill. Some Members wanted time to enable them to inspect the area and make enquiries regarding the economic condition of the
12-40 p.m. peasants. The Committee met again on the 6th September 1952, and recommended that the maximum rates of water-cess of Rs. 25 for cotton, Rs. 18 for paddy and Rs. 10 for millet, should be reduced to Rs. 20, Rs. 15 and Rs. 7-8-0 respectively. It has proposed no other changes in the Bill. The rates proposed are only the maximum rates, and the Government will see that in any case the maximum rates are not levied within the next two years. I submit the Bill, as amended by the Select Committee, for the acceptance of the House."

MR. SPEAKER :—" The motion is—

'That the Bhavani Reservoir Irrigation Cess (Amendment) Bill, 1952 (L.A. No. 10 of 1952), as amended by the Select Committee be taken into consideration.' "

[a] Printed as Appendix on pages 442–443 infra.

7th November 1952]

* SRI VAVILALA GOPALAKRISHNAIAH :—" అధ్యక్షా, ఇప్పుడు ఒక ప్రధానమైన కొత్త పద్ధతి ప్రారంభించబడింది. ఇదివరకు ఇటువంటి పద్ధతి అంతగా లేదు. ఎక్కడైతే ప్రభుత్వము నీటి సౌకర్యము కలుగజేస్తున్నారో ఆయా చోట్ల కొత్తగా పన్నులు వేయడం ప్రారంభించబడింది. క్రొత్తగా కట్టేటటువంటి ప్రతి ప్రాజెక్టుకుగాను ప్రజలనుండి డబ్బు రావలెనని వారినుండి నిర్బంధంగా వసూలుచేయుటకు ఈనాడు పూనుకొన్నారు.

" ఇదివరలో K.C. Canal సమస్య వచ్చినప్పుడు ఆ నీళ్ల సౌకర్యము ప్రజలకు కలుగజేసినందుకు నిర్బంధముగా దానికి పన్ను విధించారు. దాని క్రింద పొలమునకు ఆయకట్టు నియమ నిర్బంధం లేదు. సన్నకారు రైతు పని అపాయం అవుతున్నది. వర్షం లేని రోజులలో పెద్ద రైతులు ఉన్న నీటిని వాడుకుంటారు. అప్పుడు సన్నకారు రైతుకు నీరు లభించదు. వర్షం ఉన్న సంవత్సరంలో పెద్ద రైతులు నీరు వాడరు. అందువలన ఆ నీరంతా చిన్న రైతు పొలంలోకి మిగిలిపోతున్నది. వర్షము ఎక్కువ వచ్చినప్పుడు ఈ మురికి కాలువలనుండి పొలాలను ముంచివేయును. వర్షము రాకుండా ఉంటే ఈ canal నీరంతా ముందుకుపోవును. ఈ విధముగా అక్కడ చిన్న రైతులు పొలాలను వర్షమువచ్చినా కష్టమే, వర్షము రాకపోయినా కష్టముగా యున్నది. ఈ సందర్భం గుర్తించుకొని విచారణ వచ్చినపుడు క్రొత్తగా కట్టే ప్రాజెక్టులలో నిర్బంధ ఆయకట్టు ఉండవలెనన్నారు. ఈనాడు ప్రాజెక్టు వచ్చినప్పుడు, నిర్బంధంగా పన్నులు వేయాలనే సమస్య వచ్చినది. ఇదే రీతిగనే కొత్తగా కట్టే ప్రాజెక్టులన్నిటికి ఈ విధమైన పన్నులు వేయాలని తలపెడుతున్నారు. అందుకనే గోదావరి ప్రాజెక్టుగాను, రామపాద సాగరు ప్రాజెక్టుకుగాను ప్రజలనుండి డబ్బు వసూలు చేయడానికి ఒక agreement కూడా తీసుకొన్నారు. అసలు, ఈ అధిక పన్నులు వసూలు చేయడానికి ప్రజలు అంగీకరించిన మీదటనే వసూలు చేస్తున్నారా అనునది మొదటి ప్రశ్న. తరువాత అసలు ఇటువంటి అధిక పన్నులు వేయవచ్చునా అనేది రెండవ ప్రశ్న. క్రొత్త ప్రాజెక్టులు కట్టేందుకు మావద్ద డబ్బులేదు, మీరు ఇవ్వాలి అని ప్రభుత్వమువారు అంటున్నారు. సరే అది కొంతవరకు ఒప్పుకోవలసిందే. కాని అది ఎంతవరకు ఇవ్వవలసియుంటుంది అనేది ఒక సమస్య. ఈ అధికపన్నులు 200, 300 రూపాయల చొప్పున ఇవ్వాలంటే చాలా కష్టముగా ఉంటుంది. రైతులు భరించలేరు. రైతులకు దానికి తగినటువంటి లాభముకూడా ఉండవలెను. అందువల్లనే రాయలసీమలో ఈ వేళ అన్యాయము జరుగుచున్నది. ఏ ప్రాజెక్టులు అక్కడ కట్టవలెనన్నా, దానివల్ల 1 per cent, 2 per cent కూడ లాభము రాదు అని అంటున్నారు. కనుక అక్కడ ప్రాజెక్టులు ఏవి తీసుకోకుండా ఉన్నారు. అసలు ఈ పన్నుల విషయములో నేను చెప్పునది ఏమంటే, క్రొత్త ప్రాజెక్టులు కట్టేందుకు ప్రభుత్వము ప్రజలనుండి ఏమి వసూలు చేయకుండా ఉండుటయే వారి ధర్మము. ఎందుకంటె రైతులకు రావలసిన నీటి సౌకర్యాలు కలుగజేయుట ప్రభుత్వముయొక్క కర్తవ్యమైయున్నది. అయితే ప్రభుత్వము తమవద్ద ధనం లేదంటున్నది. కాబట్టి క్రొత్త ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు రైతులవద్ద ఎక్కువ మొత్తాలను వసూలు చేయకుండా కొంత తక్కువ మొత్తాలను కనీసముగా వసూలు చేయవలెనని కోరుతున్నాను. హెచ్చు పన్నులు వేయకుండా, కొద్దిగా వేస్తే రైతులకుకూడ అంత కష్టముగా ఉండదు. ప్రభుత్వము క్రొత్త ప్రాజెక్టులు కట్టేటప్పుడు, వాటిక్రింద ఆయకట్టు కట్టి, దాని ప్రకారము లెక్కవేసుకొంటారు. పన్నులు విధించడంలో ఇంత percentage అని వేస్తే కొంత మేలు. కాని, అదనంగా ఇంత మొత్తమని విధిస్తే అంతకంటె

[Sri Vavilala Gopalakrishnaiah] [7th November 1952

అన్యాయము ఉండదు. కనుక యీ పన్నులు విధించడంలో సాధ్యమైనంత తక్కువగా, క్రమముగా వేయవలెనని కోరుతున్నాను. ఇప్పుడు కొద్ది సంవత్సరాలుగా వర్షాలు చాలా తక్కువగా ఉంటున్నవి. ముందు 45 అంగుళాలు వర్షాలు కురిసే ప్రాంతాలలో ఈనాడు 22, 23 అంగుళాలు వర్షముకూడా లేకుండా పోతున్నది అది ఎందుకో! దీనికి కారణమేమిటో నేను చెప్పలేను. Agriculture Department వారు, ఇతర మేధావులు దాన్ని గురించి చెప్పవలసి యుంటుంది. ఈనాడు వర్షాలు తక్కువగా ఉంటున్నందువలననే, ప్రాజెక్టుల అవసరము ఎక్కువైనది. రైతులు నీళ్లకు చాల ఇబ్బందులు పడుతున్నారు. రాయలసీమ, అట్లాగె వెనుకపడిన విశాఖపట్నం జిల్లాలోని ప్రజలు వ్యవసాయమునకు తగిన నీళ్ల సౌకర్యాలులేక పొలాలను సాగుచేసుకోలేకుండా ఉన్నారు. ఈ కరువు పరిస్థితులలో వారు ఎక్కువ పన్నులు ఇచ్చుకొను స్థితిలో లేరు. కనుక ఆ ప్రాంతాలలో అసలు అధిక పన్నులు విధించవచ్చునా అనునది ఒకసమస్య. ఒకవేళ తప్పనిసరిగా పన్నులు వేయవలసివస్తే అవి తక్కువగా వేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నాను."

MR. SPEAKER :—"The hon. Member has given notice of an amendment to clause 3. When that clause is taken up, the hon. Member will have an opportunity to speak. I have no objection if he speaks now also."

* SRI VAVILALA GOPALAKRISNAIAH :—"ఇది ముఖ్యమైన విషయం. Amendment ను move చేస్తూకూడా మాట్లాడుతాను."

* SRI T. VISWANATHAM :—"The hon. Member says, Sir, that the Bill involves an important principle, that he will speak on the Bill now, and also on the amendment later."

* SRI VAVILALA GOPALAKRISHNAIAH :—"ఈ బిల్లులోని ప్రిన్సిపల్‌ను ఇతర ప్రాంతాలకు వర్తింప చేయవద్దని కోరుతున్నాను. నేడు న్యాయంగా చూచినట్లయితే రైతాంగం యొక్క స్థితిగతులే బాగుపడలేదు. మెట్ట ప్రాంతాలలో హెచ్చుశిస్తులు రైతులు చెల్లించలేరు. ఈ మధ్యన ఢిల్లీలో జరిగిన ఆర్థికమంత్రుల సమావేశంలో వారు గ్రామాలలోని రైతుల స్థితిగతులు మారినట్లు భావించారని తెలుస్తోంది. కాని అది యదార్థంకాదు. మద్రాస్ ప్రభుత్వం ఎకనామిక్ అడ్వయిజరు నటరాజన్ గారు ఢిల్లీలోని V.K.R.V. Rao గారు గ్రామస్థుల ఆదాయం ఏమంత పెరుగలేదు. యదార్థ మాలోచిస్తే వెనుకటి ధరలకు ఇప్పటి ధరలకు వ్యత్యాసాన్ని బట్టి రైతు ఆదాయం 8 రూపాయలు తగ్గినదని వారు వెల్లడించారు. ఈ కారణం చేత రైతులపై హెచ్చుభారం వేయవద్దని కోరుతూ యింతటితో విరమిస్తున్నాను."

* THE HON. SRI M. A. MANICKAVELU NAICKER :—"Sir, I did not understand what the hon. Member said. The matter is simply this. There is already the Bhavani Irrigation Cess Act, 1933. The Government now propose to amend it for two reasons. One reason is that the original Act provides for cess only on dry crops. This Bill now provides for the levy of cess on wet crops. Also it provides for a rotation of crops in the interests of the fertility of the soil. These are the two main points. All sections of the House were represented on the Select Committee. We came to a more or less unanimous conclusion, and I thought

7th November 1952] [Sri M. A. Manickavelu Naicker]

that there would not be much difference of opinion in this House. Probably the hon. Member Vavilala Gopalakrishnaiah is not aware of this. If the Leader of the Opposition makes him understand what the matter is, he will be all right, Sir."

MR. SPEAKER :—" The question is—

'That the Bhavani Reservoir Irrigation Cess (Amendment) Bill, 1952 (L.A. Bill No. 10 of 1952), as amended by the Select Committee be taken into consideration.' "

The motion was carried.

Clause 2 was put and carried.

Clause 3.

* SRI VAVILALA GOPALAKRISHNAIAH :—" Sir, I move the amendment standing in my name, namely—

'For "*twenty rupees*", "*fifteen rupees*" and "*seven rupees eight annas*", substitute "*fifteen rupees*", "*twelve rupees*" and "*five rupees*" *respectively.*'

" సెలెక్టు కమిటీలో రేట్లు ఏకగ్రీవంగా అంగీకరింపబడినప్పటికి యీ సవరణను నేను ఎందువల్ల ప్రతిపాదింపవలసి వచ్చినదని మంత్రిగారు తెలియజేసారు. ఈ సవరణను ప్రతిపాదించుటలో నా అభిప్రాయాన్ని మనవి చేస్తాను. కోయంబత్తూర్ జిల్లాలో యీ రేట్లు ప్రతిపాదించినందువల్ల నా కెట్టి అభ్యంతరం లేదు. కాని అదే రేటు ఇతర ప్రాంతాలకుకూడా వర్తింపజేసినట్లయితే ప్రజలకు అన్యాయంచేసిన వాళ్ల మౌతామనే ఉద్దేశ్యంతోనే యీ సవరణను ప్రతిపాదించాను. 20 రూపాయ లున్నచోట 15 రూపాయలుగాను, 10 రూపాయ లున్నచోట 7-8-0 రూపాయలుగాను, 15 రూపాయ లున్నచోట 12 రూపాయలుగాను మార్పు చేయవలెనని నేను సూచించాను, మంత్రిగారు బిల్లులో నిర్ణయించిన రేటు ఒక కోయంబత్తూర్ జిల్లాకు మాత్రమే వర్తిస్తాయని ఆయా సందర్భాలనుబట్టి ఇతర ప్రాంతాలలో రేట్లు నిర్ణయింపబడతా యని మంత్రిగారు చెప్పారు. అంతవరకు నయమే. కాని, మెట్ట ప్రాంతాలలో నీటి వసరులు ఏర్పాటు చేసినపుడు ఇంత హెచ్చురేట్లు వేయవద్దని మంత్రిగారిని కోరుతున్నాను. ఈ బిల్లులోని ప్రిన్సిపల్‌ను యితర ప్రాంతాలకు వర్తింపజేయవద్దని కోరుతూ ప్రతిపాదనను move చేస్తున్నాను."

SRI G. BAPANAYYA :—" I second the amendment, Sir."

* THE HON. SRI C. SUBRAMANIAM :—" Sir, there is some misunderstanding on the part of the hon. Member. This Bill relates to the Lower Bhavani Project. Members who represent that area were in the Select Committee. Those who are interested in that area were in the Select Committee. As a matter of fact, they wanted time so that they might go to the area and consult the people there, and then come to a decision. Time was given for that purpose. The hon. Member Mr. Ramamurthi was one of the Members. He wanted that he should contact all the ryots

[Sri C. Subramaniam] [7th November 1952

there, and then take a decision. So the Select Committee meeting was adjourned for the purpose, and when we met again, we considered the whole thing, and we came to a unanimous decision. We have already made some reduction. In the original Bill we proposed a higher rate of taxation. In the Select Committee we made some reductions. It is not a question of principle now. As a matter of fact, the principle of the Bill has been accepted. Now the hon. Member wants that it should be Rs. 15 instead of Rs. 20. It is not a question of principle. It is a question of reduction. This matter has been fully considered, and then we fixed this levy. There is no use of reducing once at the Select Committee stage and again reducing at the instance of one hon. Member. After all, he does not know the conditions existing in the Lower Bhavani Project, and it is no use saying that the cess should be reduced.''

MR. SPEAKER :—'' Is the hon. Member withdrawing his amendment? ''

SRI VAVILALA GOPALAKRISHNAIAH :—''మంత్రిగారు ఇచ్చిన హామీ మీద నేను నా సవరణలను withdraw చేసుకొంటున్నాను.''

SRI T. VISWANATHAM :—'' He says that on the assurance given by the Hon. Minister, he is withdrawing the amendment.''

MR. SPEAKER :—'' Whether he is withdrawing the amendment on the assurance given by the Hon. Minister or otherwise is not the concern of the chair. I hope the House gives permission to the hon. Member to withdraw the amendment.''

The amendment of Sri Vavilala Gopalakrishnaiah was by leave withdrawn.

Clause 3 was put and carried.

Clause 4 was put and carried.

Clause 1 and the Preamble were put and carried.

* THE HON. SRI M. A. MANICKAVELU NAICKER :—
'' Sir, I move—

> '*That the Bhavani Reservoir Irrigation Cess (Amendment) Bill, 1952 (L.A. Bill No. 10 of 1952), be passed into law.*'

Sir, I thank, hon. Members including Sri Vavilala Gopalakrishnaiah for co-operating with me in passing the Bill.''

MR. SPEAKER :—'' The question is—

'That the Bhavani Reservoir Irrigation Cess (Amendment) Bill, 1952 (L.A. Bill No. 10 of 1952), be passed into law.' ''

The motion was carried and the Bill was passed into law.